

manisakshiteluguda liy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 25, శనివారం 10 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది: హరీశ్ రావు



అధికారంలో ఉన్నవారికి ఈసీ రక్షణ కవచం కాదన్న హరీశ్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

అన్నిటికన్నా ప్రజాస్వామ్యం గొప్పదని వ్యాఖ్య

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన.. నెలలోగా దరఖాస్తులు క్లియర్



జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం

సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి

దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి

తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు.

ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా..

నేను గోకుతూనే ఉంటా!: వెంకట్ బల్మూర్



కేటీఆర్ బాగోతాలను ప్రతీ వారం సీరియల్‌లా బయటపెడతానన్న వెంకట్ బల్మూర్

ఆయన ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' పంపిస్తున్నట్లు వెల్లడి

డెక్కన్ సెరాయ్ హోటల్ వ్యాపారంపై విచారణ జరపాలని డిమాండ్

ఓ సినీ నటితో చేసిన చాటింగ్‌ను కేటీఆర్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్న

కేసీఆర్, కేటీఆర్ మధ్య మాటలు లేవని,

రేవంత్ రెడ్డి కుటుంబం ఓ అనకొండ ఫ్యామిలీ: మన్నె క్రిశాంక్



817 ఎకరాల ప్రభుత్వ భూమి తాకట్టు పెట్టి రూ.12,818 కోట్ల రుణం తీసుకున్నారన్న క్రిశాంక్

భూముల విలువ తగ్గించి రుణాలు పొందారంటూ ఆరోపణ

తెలంగాణ సంపద కోసం పోరాడుతూనే ఉంటానని వెల్లడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం తెలంగాణలో అక్రమాస్తులు కూడగడుతూ 'అనకొండ ఫ్యామిలీ'గా మారిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు

అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా?

జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!



ట్యాంక్‌బండ్, చెరువులు, పార్కుల వద్ద కేక్ కటింగ్‌లు చేయొద్దని సూచన

ట్యాంక్‌బండ్ ప్రమాదంలో చిన్నారి, ఆమె బంధువు మృతి

రోడ్లపై వేగంగా వెళ్లే వాహనాలతో ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిక

ఇళ్లలో లేదా సురక్షిత ప్రదేశాల్లోనే పుట్టినరోజు వేడుకలు చేసుకోవాలని సూచన

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్‌బండ్‌తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి కేక్ కటింగ్‌లు చేయొద్దని స్పష్టం చేశారు. సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి, ఆమె బంధువు ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి పుట్టినరోజు వేడుకల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని సజ్జనార్ తెలిపారు.

ఈ ఘటన నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌లో ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు



తెలంగాణలో 95 లక్షల ఓట్ల తొలగింపు వార్త అవాస్తవం: ఎన్నికల ప్రధానాధికారి

తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 9: తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్లను మాత్రమే ఏఎన్‌డీడీ (ూూణణ) కేటగిరీలో గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 92,88,187 నోటీసులు జారీ చేశామని చెప్పారు. 92,23,486 మంది ఓటర్లకు నోటీసులు అందగా.. ఇంకా 64,701 నోటీసులను పంపిణీ చేయాల్సి ఉందన్నారు.

ఇప్పటివరకు నోటీసులు అందుకున్న వారిని 82,11,205 మంది విచారణలు పూర్తి అయినట్లు ఎస్ఈసీ తెలిపారు. తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు 74,62,851 మందిని అర్హులుగా గుర్తించామని.. అనర్హులుగా గుర్తించిన ఓటర్లు 12,969 మంది మాత్రమే అని తెలిపారు. మరో 18,12,367 మంది ఓటర్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. 2026, నవంబర్ 5 లోపు మిగిలిన నోటీసులపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఓటర్ల జాబితాపై వచ్చిన వార్త వాస్తవాలకు దూరంగా ఉందన్న

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?: కిషన్ రెడ్డి



ప్రజా తీర్పును గౌరవించడం కాంగ్రెస్‌కు అలవాటు లేదన్న కిషన్ రెడ్డి

రాహుల్ గాంధీ తీరులో ప్రమాదకర ధోరణులు కనిపిస్తున్నాయని విమర్శ

ఫలితాలు వ్యతిరేకిస్తే రాజ్యాంగ సంస్థలపై కాంగ్రెస్ విష ప్రచారం చేస్తుందని మండిపాటు

ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా.. నేను గోకుతూనే ఉంటా!: వెంకట్ బల్మూర్

కేటీఆర్ బాగోతాలను ప్రతీ వారం సీరియల్‌లా బయటపెడతానన్న వెంకట్ బల్మూర్.ఆయన ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' పంపిస్తున్నట్లు వెల్లడి డెక్కన్ సెరాయ్ హోటల్ వ్యాపారంపై విచారణ జరపాలని డిమాండ్ ఓ సినీ నటితో చేసిన చాటింగ్‌ను కేటీఆర్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్న కేసీఆర్, కేటీఆర్ మధ్య మాటలు లేవని, మధ్యవర్తిత్వం జరుగుతోందని వ్యాఖ్యబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ వెంకట్ బల్మూర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యవహారశైలిపై సంచలన ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై ప్రతీ వారం ఒక సీరియల్ లాగా ఆయన బాగోతాలను బయటపెడతానని హెచ్చరించారు. "ఇక నుంచి కేటీఆర్ మమ్మల్ని గోకకపోయినా, నేను గోకుతూనే ఉంటా" అని వ్యాఖ్యానించిన బల్మూర్, కేటీఆర్ ఇంటికి, పార్టీ ఆఫీసుకు 'గోకుడు మందు' (ఇచ్ గార్డ్) పంపిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా వెంకట్ బల్మూర్ మాట్లాడుతూ.. తాము కేటీఆర్ బాగోతాలు బయటపెడితే, బీఆర్ఎస్ నేతలు తమ ముఖ్యమంత్రిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. 2019 నుంచి 2022 మధ్య ఓ సినీ నటితో జరిపిన సోషల్ మీడియా సంభాషణలను కేటీఆర్ ఎందుకు డిలీట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ హోటల్ వ్యాపార రహస్యాలు ప్రజల ముందు ఉంచాలన్నారు. "2015లో రూ.5 కోట్లుగా ఉన్న డెక్కన్ సెరాయ్ హోటల్ షేర్ విలువ, పదేళ్లలో రూ.175 కోట్లకు ఎలా పెరిగింది? ఈ అంశంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ కోరతాం" అని స్పష్టం చేశారు.ఏ విచారణకైనా సిద్ధమని చెప్పే కేటీఆర్, పాస్‌పోర్ట్ సీజ్ చేయాలన్న పోలీసుల అభ్యర్థనపై కోర్టును ఎందుకు ఆశ్రయించారని బల్మూర్ ప్రశ్నించారు. కేటీఆర్ చెప్పేవి నీతి మాటలని, చేసేవి అవినీతి పనులని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టేందుకు కృషి చేస్తుంటే, కేటీఆర్ డ్రగ్స్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు.తాను చెప్పేవన్నీ అబద్ధాలైతే కేటీఆర్ లైవ్‌లోకి వచ్చి వాస్తవాలు చెప్పాలని, డ్రగ్ టెస్టుకు సిద్ధమని ప్రకటించాలని సవాల్ విసిరారు. ప్రస్తుతం కేసీఆర్ కూడా కేటీఆర్‌తో మాట్లాడటం లేదని, తండ్రీకొడుకుల మధ్య పంచాయతీని నవీన్ రావు తండ్రి కొండల్ రావు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారని బల్మూర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఎందుకు ఎవరితో కలవడం లేదో బీఆర్ఎస్ మిత్రులు కూడా ఆలోచించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా, ఫాంహౌస్ లో కేటీఆర్ కు రహస్య ట్రీట్ మెంట్ అంటూ సంచలన ట్వీట్లు కూడా చేశారు.

రేవంత్ రెడ్డి కుటుంబం ఓ అనకొండ ఫ్యామిలీ: మన్నె క్రిశాంక్

817 ఎకరాల ప్రభుత్వ భూమి తాకట్టు పెట్టి రూ.12,818 కోట్ల రుణం తీసుకున్నారన్న క్రిశాంక్ భూముల విలువ తగ్గించి రుణాలు పొందారంటూ ఆరోపణ తెలంగాణ సంపద కోసం పోరాడుతూనే ఉంటానని వెల్లడిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబం తెలంగాణలో అక్రమాస్తులు కూడగడుతూ 'అనకొండ ఫ్యామిలీ'గా మారిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంపై సంచలన విమర్శలు చేశారు.హైదరాబాద్‌లోని ఇజ్జత్ నగర్, మోకిల, మియాపూర్, ఇంజాపూర్, చిలుకూరు, పటాన్‌చెరు, గాజులరామారం, జవహర్ నగర్ వంటి అత్యంత విలువైన ప్రాంతాల్లోని 817 ఎకరాల భూమిని తాకట్టు పెట్టి రూ.12,818 కోట్లకు పైగా రుణాలు సమీకరించారని ఆయన ఆరోపించారు. ఈ భూముల మార్కెట్ విలువ ఎకరానికి రూ.150 కోట్లకు పైగా ఉండగా, కేవలం రూ.15 కోట్లుగా చూపించి రుణాలు పొందారని విమర్శించారు. తాకట్టు పెట్టిన భూమిలో కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా సంస్థ ఎలా కంటైనర్లను ఏర్పాటు చేసిందని ఆయన ప్రశ్నించారు.తాను అక్రమాస్తులపై ప్రశ్నిస్తుంటే నిజం బయటపడుతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి, ఆయన బృందం స్పందించడం లేదని క్రిశాంక్ అన్నారు. తాను వ్యక్తిగత ఆస్తుల గురించి కాకుండా, తెలంగాణ సంపద గురించే ప్రశ్నిస్తున్నానని, ఎన్ని బెదిరింపులు వచ్చినా రాష్ట్ర వనరుల పరిరక్షణకు పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు.

అర్ధరాత్రి బర్త్‌డే వేడుకలా? జాగ్రత్త.. సజ్జనార్ హెచ్చరిక!

అర్ధరాత్రి వేళ రోడ్లపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ నగరవాసులకు విజ్ఞప్తి చేశారు. ట్యాంక్‌బండ్‌తో పాటు నగరంలోని ప్రధాన రహదారులు, చెరువులు, పార్కుల వద్ద అర్ధరాత్రి కేక్ కటింగ్‌లు చేయొద్దని స్పష్టం చేశారు. సరదా కోసం చేసే చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు రోజుల క్రితం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ట్యాంక్‌బండ్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరేళ్ల చిన్నారి, ఆమె బంధువు ప్రాణాలు కోల్పోయారు. చిన్నారి పుట్టినరోజు వేడుకల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయిందని సజ్జనార్ తెలిపారు.

ఈ ఘటన నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌లో ప్రమాదాలు జరిగే ప్రాంతాన్ని ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించినట్లు చెప్పారు. ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టామని, సంబంధిత ప్రభుత్వ శాఖలతోనూ సమీక్ష నిర్వహించామని వెల్లడించారు.

అర్ధరాత్రి వేళ రోడ్లపై పాదచారుల రాకపోకలు తక్కువగా ఉండటంతో వాహనాలు వేగంగా వెళుతుంటాయని సజ్జనార్ హెచ్చరించారు. అలాంటి సమయంలో చిన్నపిల్లలను వెంటబెట్టుకుని రోడ్ల మధ్యకు రావడం ప్రమాదకరమన్నారు. పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఇంట్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని సూచించారు.ట్యాంక్‌బండ్‌పై వేడుకలు నిర్వహించడంపై ఇప్పటికే జీహెచ్ఎంసీ నిషేధాజ్ఞలు ఉన్నాయని గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, వేడుకల కోసం అక్కడికి వచ్చే వారిని వెనక్కి పంపిస్తున్నా, మళ్లీ అర్ధరాత్రి వేడుకలకు వస్తుండటంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని పేర్కొన్నారు. క్షణకాలపు ఆనందం కోసం విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, ఇకపై ట్యాంక్‌బండ్, చెరువులు, బహిరంగ ప్రదేశాల్లో అర్ధరాత్రి వేడుకలు నిర్వహించవద్దని నగరవాసులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజల విశ్వాసాన్ని ఈసీ కోల్పోతోంది: హరీశ్ రావు

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక వంటిదని, అది అధికారంలో ఉన్నవారికి రక్షణ కవచంలా మారకూడదని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం పనితీరు, నియామకాలపై వస్తున్న ప్రశ్నలతో రాజ్యాంగ పునాదులు బలహీనపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితా సవరణలో (సర్) భాగంగా పెద్ద ఎత్తున ఓట్లను తొలగించడం వల్లే ఈసీపై ప్రజలకు నమ్మకం పోతోందన్నారు. "ప్రజాస్వామ్యం అన్నింటికన్నా గొప్పది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడంలో విఫలమైతే, అందుకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలి" అని హరీశ్ రావు స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 324, 325, 326 ప్రకారం స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలు జరగాలని గుర్తుచేశారు.

జీఓ 59పై మంత్రి పొంగులేటి ప్రకటన.. నెలలోగా దరఖాస్తులు క్లియర్

జీఓ 59 పెండింగ్ దరఖాస్తులకు నెలలోగా పరిష్కారం సీఎం రేవంత్ రెడ్డి హామీ అమలులో భాగంగా ఈ నిర్ణయమని వెల్లడి
దరఖాస్తుల పరిశీలనకు ఆదేశాలు జారీ చేశామన్న మంత్రి తెలంగాణలో జీఓ 59 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 500 చదరపు గజాల లోపు ఉన్న ప్లాట్లకు సంబంధించిన దరఖాస్తులను నెల రోజుల్లోగా పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 22-ఏ సమస్యల పరిష్కార హామీ అమలులో ఇది మరో కీలక ముందడుగు అని అన్నారు.ఈ మేరకు పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం మెమో నెం. 48030 జారీ చేసిందని మంత్రి వివరించారు. "జీఓ 59 అమలులో ఎలాంటి అక్రమాలకు తావులేదు. నిబంధనల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయి" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జారీ చేసిన కన్వేయన్స్ డీడ్‌లపై కూడా సమగ్ర సమీక్ష నిర్వహిస్తామని పొంగులేటి వెల్లడించారు.సీఎం హామీ ఇచ్చిన 24 గంటల్లోనే 22-ఏ సమస్యలపై ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని... 10 నుంచి 12 రకాల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. జీఓ 118, జీఓ 76లకు అనుగుణంగా స్పష్టమైన మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముందస్తు అనుమతులు పొంది 22-ఏ జాబితాలో ఉన్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు కూడా అనుమతి ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.

ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా?: కిషన్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీకి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ప్రజా తీర్పును గౌరవించడం అలవాటు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. రాహుల్ గాంధీ పనితీరులో ఒక వింత, ప్రమాదకరమైన ధోరణి కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. వారికి అనుకూలంగా ఫలితాలు వచ్చినప్పుడే ప్రజాస్వామ్యం ఉన్నట్టా? అని ప్రశ్నించారు. ఫలితాలు వ్యతిరేకంగా వస్తే రాజ్యాంగ సంస్థలపై విష ప్రచారం చేస్తారా? అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయనప్పుడల్లా ఎన్నికల సంఘం, కాగ్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్ వంటి రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీయడం అలవాటుగా మార్చుకుందని ఆయన ఆరోపించారు. ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు, రాజ్యాంగ సంస్థలు అవినీతిమయమయ్యాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలకు దిగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ కీలకమైన సంస్థలపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని దెబ్బతీసే లక్ష్యంతోనే కాంగ్రెస్ ఇలాంటి ప్రచారాలు చేస్తోందని ఆయన విమర్శించారు.

మణి సాక్షి MANISAKSHI నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు తెలుగు దినపత్రిక

తెలంగాణలో 95 లక్షల ఓట్ల తొలగింపు వార్త అవాస్తవం: ఎన్నికల ప్రధానాధికారి

తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 9: తెలంగాణలో 95 లక్షల ఓట్లు తొలగింపు వార్త అవాస్తవమని ఎస్ఈసీ తెలిపారు. 95 లక్షల ఓట్లను తొలగించారంటూ వచ్చిన వార్తపై తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి వివరణ ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణపై తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 73,39,235 మంది ఓటర్లను మాత్రమే ఏఎస్‌డీఈ (ఖూాణణ) కేటగిరీలో గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 92,88,187 నోటీసులు జారీ చేశామని చెప్పారు. 92,23,486 మంది ఓటర్లకు నోటీసులు అందగా.. ఇంకా 64,701 నోటీసులను పంపిణీ చేయాల్సి ఉందన్నారు.ఇప్పటివరకు నోటీసులు అందుకున్న వారిని 82,11,205 మంది విచారణలు పూర్తి అయినట్లు ఎస్ఈసీ తెలిపారు. తుది ఓటర్ల జాబితాలో చోటు కల్పించేందుకు 74,62,851 మందిని అర్హులుగా గుర్తించామని.. అనర్హులుగా గుర్తించిన ఓటర్లు 12,969 మంది మాత్రమే అని తెలిపారు. మరో 18,12,367 మంది ఓటర్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. 2026, నవంబర్ 5 లోపు మిగిలిన నోటీసులపై నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. ఓటర్ల జాబితాపై వచ్చిన వార్త వాస్తవాలకు దూరంగా ఉందన్న తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి పేర్కొన్నారు.

మోడల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు....

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 10:

పట్టణంలోని పీఎంశ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. పూల పండుగ విశిష్టతను, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, ప్రకృతితో మనకున్న అనుబంధాన్ని చాటేలా కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా విద్యాలయం ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యతా భావం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని, భావితరాలకు అందించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



రీ-సర్వే గ్రామాలలో తదుపరి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు...

మంచిర్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 10:

రీ-సర్వే గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తదుపరి చర్యలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, తాండూర్, నెన్నెల, భీమిని, వేమనపల్లి మండలాల తహశీల్దార్లు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాములు మాట్లాడుతూ, రీ-సర్వే గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్ అనంతరం తదుపరి చర్యల కార్యాచరణ వేగవంతం చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో మిగిలి ఉన్న పనులను గుర్తించి, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ తదుపరి సర్వే కార్యకలాపాలను వేగవంతం చేయాలని, ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు



శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు....

మందమర్రి, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి, అక్టోబర్ 10:

పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ తిరుమల, డీన్ రవితేజ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు మల్లంపల్లి శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్లు నాగరాజు, జయశ్రీ, రోజా లు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంగురంగుల బతుకమ్మలు, సంప్రదాయ వేడుకలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ వేడుకలు విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి పట్ల గౌరవాన్ని, మన సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

శ్రీ ప్రతిభా విద్యానికేతన్నా పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు.....

మాగనూరు జిల్లా (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 10

మాగనూరు మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభా విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థుల చేత కోలాటాలు నాట్య నృత్యాలతో ఘనంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్సారెస్పీ నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వడం సంతోషకరం

రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందించాలి: డా. రఘు....

మెట్ పల్లి(మణి సాక్షి) అక్టోబర్ 10



కోరుట్ల: నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యపై ప్రభుత్వం స్పందించి, ఎస్సారెస్పీ నుంచి నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వడంపై డా. రఘు హర్షం వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఇటీవల వీడియో ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తికి స్పందించి నీటి విడుదలకు ఆదేశాలు ఇవ్వడం సంతోషకరమన్నారు.పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందితేనే రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. పంటలు ఎండిపోయిన తర్వాత కాకుండా, పంటకు నీరు అవసరమైన సమయంలోనే సరఫరా చేయడం ముఖ్యమన్నారు. విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, సాగునీరు అందేవరకు సమస్యపై నిరంతరం దృష్టి సారిస్తామని తెలిపారు.రైతుల సాగునీటి సమస్యపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వానికి డా. రఘు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు సకాలంలో సాగునీరు అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలను ఖండించిన మాల మహానాడు నాయకులు

రోస్టర్ విధానాన్ని సవరించి మాలలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్...

కాజిపేట్ (మణి సాక్షి) న్యూస్ రిపోర్టర్ శ్రావణ్ అక్టోబర్ 10:.

వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బండి అశోక్, కొరివి అనిల్ కుమార్, గొర్రె రమేష్ మాట్లాడారు. మందకృష్ణ మాదిగ వ్యాఖ్యలను ఖండిస్తూ, రోస్టర్ విధానంలో మాలలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బండి అశోక్ మాట్లాడుతూ, మాలలపై మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మాలల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం రోస్టర్ విధానాన్ని సమీక్షించి, మాలలకు న్యాయం జరిగేలా అవసరమైన సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు.కొరివి అనిల్ కుమార్ మాట్లాడుతూ, మాలలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మందకృష్ణ మాదిగ మానుకోవాలని అన్నారు. రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం జరగకుండా, ఉద్యోగ నియామకాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.గొర్రె రమేష్ మాట్లాడుతూ, మాలల మనోభావాలను గౌరవిస్తూ మందకృష్ణ మాదిగ బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. రోస్టర్ విధానాన్ని పారదర్శకంగా అమలు చేసి, మాలలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 10:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో కృష్ణానగర్, శివవీధి, విద్యానగర్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొని మొదటగా అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి బతుకమ్మలకు జ్యోతి వెలిగించి అట్టహాసంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.
విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ సంప్రదాయ ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమం ఆకట్టుకుంది.
ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ కళాశాలల పాఠశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసు ఇవ్వకుండా తొలగించే అధికారం ఎవరిచ్చారు?

మాగనూరు మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డికి అశోక్ గౌడ్ సూటి ప్రశ్న!.....

నారాయణపేట జిల్లా మాగునూరు (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 10



.మాగనూరు మండల కేంద్రంలో భారతీజనతాపార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ విలేకరులసమావేశం నిర్వహించి, తనను మండల ప్రధాన కార్యదర్శి బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు మండల అధ్యక్షుడు జయానంద్ రెడ్డి ప్రకటించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.మండల ప్రధాన కార్యదర్శిని తొలగించే అధికారం మీకు ఎవరిచ్చారు? కనీసం షోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ కోరే విధానం కూడా పాటించరా? పార్టీకి సంబంధించిన క్రమశిక్షణా చర్యలు తీసుకోవడానికి నిర్దిష్టమైన విధానాలు ఉంటాయి. వాటిని పక్కనపెట్టి ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని అశోక్ గౌడ్ ప్రశ్నించారు.ఒకవేళ నాపై ఏవైనా ఆరోపణలు ఉంటే ముందుగా షోకాజ్ నోటీసు ఇచ్చి, నా వివరణ కోరాలి. అనంతరం పార్టీ నిబంధనల ప్రకారం సంబంధిత నాయకత్వం నిర్ణయం తీసుకోవాలి. అంతేకానీ, పత్రికల ద్వారా నా బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించడం ఏ విధమైన పార్టీ క్రమశిక్షణ అని ప్రశ్నించారు.జయానంద్ రెడ్డి ఒక్క విషయం గుర్తుంచుకోండి!నేను మీలాగా రాజకీయ స్వార్థాల కోసం పార్టీలు మారుతూ భారతీయ జనతా పార్టీలోకి రాలేదు. నిక్కచ్చిగా, నిజాయితీగా పార్టీ సిద్ధాంతాలను నమ్మి, ఒక సాధారణ కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నాను. నాకు పదవులు ముఖ్యం కాదు.. పార్టీ సిద్ధాంతాలు ముఖ్యం! నాకు హోదాలు ముఖ్యం కాదు.. కార్యకర్తల ఆత్మగౌరవం ముఖ్యం!
నాకు వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యం కాదు.. పార్టీ గౌరవం ముఖ్యం!పదవులువస్తుంటాయి.. పోతుంటాయి. కానీ పార్టీ కోసం పనిచేసే నిజాయితీగల కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు.నా ప్రశ్న ఒక్కటే..షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరకుండా, పార్టీ నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోకుండా ఒక మండల ప్రధాన కార్యదర్శిని తొలగిస్తున్నట్లు ప్రకటించే అధికారం మీకు ఎవరిచ్చారు? అదేవిధంగా అశోక్ గౌడ్ మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి కొనసాగుతాను వెల్లడించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఈ ఆంజనేయులు గౌడ్ వార్డ్ మెంబర్లు భరత్ కుమార్ ఆనంద్ గౌడ్ బూత్ కమిటీ అధ్యక్షులు నాయకులు భీమ్రాజ్ సురేష్ పరశురాం నవీన్ సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన రాష్ట్రస్థాయి బృందం...

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 10:



మెట్ పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆత్మకూర్, అంబేద్కర్ నగర్, జగ్గాసాగర్ ఆరోగ్య కేంద్రాలతో పాటు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, సాయిరాం కాలనీ ఆరోగ్య కేంద్రాలను రాష్ట్రస్థాయి బృందం వైద్యాధికారులు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా ఆరోగ్య కేంద్రాల్లో టీబీ చాంపియన్లు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించి, వారి కార్యకలాపాలకు సంబంధించిన డైలీ ట్రాకింగ్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీబీ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టీబీ చాంపియన్ల పనితీరు, ప్రజలకు అందిస్తున్న అవగాహన సేవలు, కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, దేశంలో క్షయవ్యాధి (టీబీ) నిర్మూలన లక్ష్యాన్ని సాధించడంలో టీబీ చాంపియన్ల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించే టీబీ సంబంధిత కార్యక్రమాలతో పాటు ఇతర ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో కూడా టీబీ చాంపియన్లను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, వ్యాధి నిర్ధారణ, ఉచిత చికిత్స, చికిత్సను క్రమం తప్పకుండా పూర్తి చేయడం, వ్యాధి వ్యాప్తి నివారణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.అలాగే, టీబీ బాధితులకు అవసరమైన సహకారం అందించడం, చికిత్స మధ్యలో నిలిపివేయకుండా ప్రోత్సహించడం, సమాజంలో టీబీపై ఉన్న అపోహలు వివక్షనుతొలగించేందుకు కృషి చేయాలని సూచించారు. టీబీ చాంపియన్ల కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సంబంధిత వైద్య సిబ్బందికి తెలిపారు.టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు టీబీ చాంపియన్లు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, డాక్టర్ వొంటెల వాణి, టీబీ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ ఆంజనేయులు, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ స్టేట్ లీడ్ ఆఫీసర్ పవన్ కుమార్, ఎం అండ్ ఈ ప్రతినిధి రాజేందర్, ఆత్మకూర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ కృష్ణవేణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.టీబీ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై, టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్....

దసరా పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలిలి అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 10:



దసరా పండుగ సందర్భంగా చాలామంది తమ స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు ఇళ్లలో చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, సూచించారు. పండుగకు ఊళ్లకు వెళ్లే వారు తమ ఇళ్ల భద్రత విషయంలో ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లా పరిధిలో చోరీల నియంత్రణకు పోలీసు శాఖ తరఫున అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో పోలీసు గస్తీని ముమ్మరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నామని పేర్కొన్నారు.తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని కోరారు. దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలుఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది.విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు.బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు.ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు అమార్చుకోవాలి. చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.
ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా!

జీవన్‌రెడ్డి హయాంలో పనులు ఎందుకు ముందుకు సాగలేదు?
మెడికల్ కాలేజీకి నిధులు ఎందుకు తీసుకురాలేదు?
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ విమర్శలు
అభివృద్ధిపై చర్చకు సిద్ధం: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య...

జగిత్యాల.(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 10:

జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డి అనవసరంగా రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో శుక్రవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూస్థానిక సమస్యలను భూతద్దంలో చూపుతూ తనతోపాటు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పరుష పదజాలంతో విమర్శలు చేయడం తగదన్నారు.ఇందిరమ్మ ఇళ్ల స్థలం కొనుగోలు చేసి వదిలేశారునూకపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 2008లో స్థలం కొనుగోలు చేసినప్పుడు జీవన్‌రెడ్డి రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్నారని సంజయ్‌కుమార్ గుర్తుచేశారు. ప్రధాన రహదారికి సుమారు కిలోమీటరు దూరంలో స్థలం ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. స్థలం కొనుగోలు చేసినప్పటికీ ఇళ్ల నిర్మాణం చేపట్టలేదని విమర్శించారు. 2014 ఎన్నికల్లో కేసీఆర్ తన మిత్రుడైన జీవన్‌రెడ్డికి రాజకీయంగా లబ్ధి చేకూర్చే వ్యూహంలో భాగంగానే తనను పోటీకి నిలబెట్టారని, ఆ రాజకీయ ఎత్తుగడల్లో తాను బలయ్యానని వ్యాఖ్యానించారు.ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ 2017లో అప్పటి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవితను కలిసి నూకపల్లి స్థలం గురించి వివరించానని తెలిపారు. దీంతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి మార్గం సుగమమైందన్నారు. 2018లో కేటీఆర్ వచ్చే వరకు అక్కడికి ఏ నాయకుడూ రాలేదని, అప్పటి స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న జీవన్‌రెడ్డి సైతం ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక చొరవ చూపలేదని ఆరోపించారు. తాను కొత్త కాంట్రాక్టర్‌తో మాట్లాడి 2018లో నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకున్నానని వెల్లడించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించి పాత బకాయిలను సైతం విడుదల చేయించామని పేర్కొన్నారు.

మెడికల్ కాలేజీపై ఎందుకీ వివాదం?

జగిత్యాలలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనులపై స్పందిస్తూ.. వనపర్తిలో నిర్మించిన మెడికల్ కాలేజీకి, జగిత్యాల మెడికల్ కాలేజీకి ఒకే నిర్మాణ సంస్థ అయిన గౌరీశంకర్ కన్‌స్ట్రక్షన్స్ పనులు చేపట్టిందని సంజయ్‌కుమార్ తెలిపారు. వనపర్తిలో పనులు పూర్తయినప్పటికీ జగిత్యాలలో ఎందుకు పూర్తి కాలేదనే అంశంపై సమీక్ష జరగాల్సి ఉందన్నారు. కాంట్రాక్టర్లు పనులు చేయాలంటే జీవన్‌రెడ్డి విమర్శలకు భయపడుతున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు ఏడు నెలలపాటు జీవన్‌రెడ్డి చెప్పినట్లుగానే పాలన సాగిందని వ్యాఖ్యానించారు. అలాంటప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మెడికల్ కాలేజీకి అదనపు నిధులు ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. కాలేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ డిసెంబరులో మెడికల్ కాలేజీని ప్రారంభించే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని, విద్యార్థులతో మాట్లాడామని చెప్పారు. విద్యార్థులు పరిస్థితిని అర్థం చేసుకున్నప్పటికీ కొందరు స్థానిక సీనియర్ నాయకులు వాస్తవాలను గుర్తించడం లేదని విమర్శించారు.

బోర్నపల్లి వంతెన నిధులు వెనక్కి

బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టకపోవడం వల్ల మంజూరైన నిధులు వెనక్కి వెళ్లాయని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించామని, వీటివల్ల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

రోళ్లవాగు ప్రాజెక్టు అభివృద్ధి గురించి మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి.. కనీసం ప్రాజెక్టు కట్టపై అయినా ఎప్పుడైనా అడుగుపెట్టారా? అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ.. జీవన్‌రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. జగిత్యాల అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులతో ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి సుమారు రూ.120 కోట్ల అవసరం ఉండగా, కేవలం రూ.14 కోట్లే మంజూరు చేశారని నందయ్య ఆరోపించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పాత బకాయిలను విడుదల చేయించామని, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.32 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పాత్రను గుర్తించాలని కోరారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తుంటే, అందులో ఆరు కోట్ల రూపాయల విలువైన మట్టిని ఎమ్మెల్యే





అమ్ముకుంటున్నారని ఆరోపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారాం గుట్ట నిర్వీర్యమైందని, నల్లగుట్ట క్రషర్ వ్యవహారంపైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలు పక్కన ఉన్నప్పుడు మాట్లాడే భాష విషయంలోనూ నాయకులు సంయమనం పాటించాలని హితవు పలికారు. దేశవ్యాప్తంగా కేసీఆర్ అవినీతిపై విమర్శలు వస్తున్నాయని చెబుతూ, అలాంటి వ్యక్తిని జీవన్‌రెడ్డి సమర్థించడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.జగిత్యాల అభివృద్ధి, గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు, ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యాలపై అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య విమర్శలు కొనసాగుతున్న నేపథ్యంలో.. నియోజకవర్గ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పెండింగ్ ప్రాజెక్టులు, విద్యా సంస్థల నిర్మాణం ఎప్పుడు పూర్తవుతాయన్నది చర్చనీయాంశంగా మారింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం బండ శంకర్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుసరి అనిల్ సభ్యులు కత్రోజ్ గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్ కాంగ్రెస్ సేవాదళ్ స్టేట్ సెక్రటరీ ముకేష్ ఖన్నా టౌన్ యూత్ అధ్యక్షులు దయల శరత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

వర్షాభావ పరిస్థితులపై మండలాల వారీగా సమగ్ర అధ్యయనం చేయాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పంట నష్టాలు, భూగర్భ జలాల స్థితిగతులు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు విస్తృతంగా చేపట్టి కూలీలకు పని కల్పించాలి
- కరువు మండలాల గుర్తింపుతో పాటు పంటల నష్టంపై క్షేత్రస్థాయి నివేదికలు సిద్ధం చేయాలి
- జల సంరక్షణ పనులు, ఫార్మ్ పాండ్స్ నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటును వేగవంతం చేయాలిలి
- వర్షాభావ పరిస్థితులు, విద్యుత్ సరఫరా, ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్-10:

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మండలాల వారీగా వర్షపాతం లోటును అంచనా వేసి, కరువు పరిస్థితులపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, ఉపాధి హామీ పనులు, కరువు మండలాల గుర్తింపు తదితర అంశాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్రం లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిన ప్రాంతాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 శాతం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం లోటు ఉన్న మండలాల వివరాలను సేకరించి, కరువు మండలాల గుర్తింపునకు అవసరమైన నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ప్రణాళిక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాల వారీగా సాధారణ కరువు, తీవ్ర కరువు పరిస్థితులపై సమగ్ర వివరాలు అందించాలని ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాల్లో వర్షపాతం లోటు ఉన్నట్లు, 320 మండలాల్లో వర్షపాతం తక్కువగా నమోదైనట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ ఉత్పత్తి తగ్గే అవకాశం ఉన్నందున పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాలు, సాగు విస్తీర్ణం తగ్గిన భూములు, పంటలు ఒత్తిడికి గురైన ఎకరాల వివరాలను సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు.

వ్యవసాయ గణాంకాలతో పాటు భూగర్భ జలాల స్థితిగతులను కూడా అధ్యయనం చేయాలని తెలిపారు.

ముఖ్యమంత్రి సమీక్షకు సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలి

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 12న మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ప్రధాన కార్యదర్శి తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ డిమాండ్, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనే మార్గాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాల ద్వారా విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ యూట్యూబ్ ఛానల్‌లో కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు ప్రైవేటు టీవీ ఛానళ్లకు కూడా లింక్ అందించాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవసరాలు పెరుగుతున్నందున వికసిత్ భారత్--గ్రామ్ జీ (ఎబీ-+ =ూవీ +) కార్యక్రమం కింద పనులను విస్తృతంగా చేపట్టాలని ప్రధాన కార్యదర్శి సూచించారు.

గత ఏడాది అక్టోబర్‌లో క్షేత్రస్థాయిలో 24,750 మంది కూలీలు పనులకు హాజరు కాగా, ప్రస్తుతం ఈ సంఖ్య 2.35 లక్షలకు చేరిందని తెలిపారు. అవసరాన్ని బట్టి ఈ సంఖ్య 5 నుంచి 7 లక్షల వరకు పెరిగే అవకాశం ఉన్నందున, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది క్రియాశీల జాబ్‌కార్డు దారులు ఉండగా, ప్రస్తుతం 2.63 లక్షల మందికి మాత్రమే పనులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సిరిసిల్ల, పెద్దపల్లి, భూపాలపల్లి, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ఉపాధి హామీ పనుల నిర్వహణ మెరుగ్గా ఉందని పేర్కొంటూ, మిగిలిన జిల్లాలు కూడా ఇదే తరహాలో పనులను విస్తరించాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో కనీసం 60 మంది కూలీలకు పని కల్పించేలా, ప్రతి ఆవాస ప్రాంతంలో ఉపాధి పనులు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులు, కమ్యూనిటీ హాళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపయోగపడే శాశ్వత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతి 40 మంది కూలీలకు ఒక నిర్వాహకులను నియమించి, మొబైల్ ఫోన్ ద్వారా హాజరు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, ఇందుకు నెలకు సుమారు రూ.9 వేల పారితోషికం అందించే విధానాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

జల సంరక్షణ పనులను వేగవంతం చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు అవసరమైన పనులను వేగవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పొలాల కాలువల శుభ్రత, చెరువుల్లో పూడికతీత, సాగునీటి కాలువల మరమ్మతులు వంటి శ్రమ ఆధారిత పనులను గుర్తించి చేపట్టాలని సూచించారు.

గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పనులను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఫార్మ్ పాండ్స్ నిర్మాణాన్ని విస్తృతంగా చేపట్టాలని, నిర్దేశించిన 50 వేల ఫార్మ్ పాండ్స్ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఇప్పటికే 33 వేల ఫార్మ్ పాండ్స్ నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. గ్రామాల్లో ఇంకుడు గుంతలు, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని, గ్రామ పంచాయతీల పరిధిలోని బోరుబావుల రీచార్జ్ పనులను అక్టోబర్ 25 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.ఉపాధి హామీ కార్యక్రమానికి సుమారు రూ.6,711 కోట్ల మేర నిధులు అందుబాటులో ఉన్నందున, వేతనాలు, సామగ్రి కొనుగోళ్లకు సంబంధించిన నిధులను నిబంధనల మేరకు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణతో పాటు ఉపాధి కల్పనకు దోహదపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.

విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ అవసరం.

రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్ డిమాండ్ పెరిగినప్పటికీ, కోతలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నామని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో ముఖ్యంగా సాయంత్రం వేళల్లో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్నందున, ప్రతిరోజూ సరఫరా పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్‌ను అనవసరంగా వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, సరఫరాకు సంబంధించిన సమస్యలను



తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని, నిరాధార సమాచార ప్రచారాన్ని అరికట్టాలని సూచించారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీరాజ్ శాఖ అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత, ఉపాధి అవసరాలు, వలసల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో సాధారణ వర్షపాతం తో పోలిస్తే 8 శాతం లోటు నమోదైందని తెలిపారు. జిల్లాలో 16 మండలాల్లో సాధారణ వర్షపాతం, ఒక మండలంలో అధిక వర్షపాతం, మూడు మండలాల్లో వర్షపాత లోటు నమోదైనట్లు వివరించారు.వానాకాలంలో వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించామని, యాసంగి సీజన్‌లో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులకు నీటి లభ్యత, వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై సూచనలు అందిస్తామని పేర్కొన్నారు.శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 46 టీ...

